దిశానిర్దేశం

● ఆర్వోబీల నిర్మాణాల జాప్యంపై అసంతృప్తి
● అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఎంపీ అర్వింద్ సమీక్ష

న్యూస్‌టుడే, నిజామాబాద్ కలెక్టరేట్


సమావేశంలో మాట్లాడుతున్న నిజామాబాద్ ఎంపీ అర్వింద్, చిత్రంలో ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, రాకేష్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్‌డీవో సాయాగౌడ్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందడంతో పాటు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడు ధర్మపురి అర్వింద్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం శనివారం నిర్వహించారు. ప్రభుత్వాలు చేపట్టిన ప్రగతి పనుల లక్ష్యాలకు సంబంధించి విద్య, రోడ్లు భవనాలు, అటవీ, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, అమృత్, పీఎం విశ్వకర్మ పథకాల పురోగతిపై చర్చించారు. అడవి మామిడిపల్లి, ఊరు మామిడిపల్లి రైల్వే వంతెన (ఆర్వోబీ) పనులు మందకొడిగా సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మాధవనగర్, అర్సపల్లి ఆర్వోబీ పనులతో పాటు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పనులపై అక్టోబరు రెండో వారంలో సమావేశం ఉంటుందన్నారు. పీఎంశ్రీ కింద 40 బడులకు రూ.20 కోట్లు మంజూరు కాగా అదనపు గదులు, గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు, మైదానాల కోసం వెచ్చిస్తున్నట్లు డీఈవో దుర్గా ప్రసాద్ వివరించారు. అడవి మామిడిపల్లి ఆర్వోబీ డిసెంబరు, మాధవనగర్ వచ్చే ఏడాది మార్చి, అర్సపల్లి పనులు వచ్చే ఏడాది సెప్టెంబరు నాటికి పూర్తవుతాయని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ హన్మంతరావు తెలిపారు. అమృత్ పథకం కింద నిజామాబాద్ నగరంతో పాటు బోధన్, ఆర్మూర్, భీమ్‌గల్ పట్టణాలకు రూ.335 కోట్లు వచ్చాయని ప్రజారోగ్య శాఖ ఈఈ తిరుపతి కుమార్ తెలిపారు. తాగునీటి సరఫరా మెరుగుకు, భూగర్భ మురుగు కాల్వ పెండింగ్ పనులకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. కాంపా నిధులు సక్రమంగా ఖర్చు చేసి పచ్చదనం పెంపొందించాలన్నారు.

పదవి ఇవ్వకున్నా సుదర్శన్‌రెడ్డే మంత్రి

రాజకీయాలు పక్కన పెట్టి అధికార పార్టీ ఎమ్మెల్యేలు అభివృద్ధికి కలిసి పని చేయాలని ఎంపీ అర్వింద్ అన్నారు. దిశ సమావేశం అనంతరం ఎమ్మెల్యేలు ధన్‌పాల్, రాకేశ్‌రెడ్డితో కలిసి కలెక్టరేట్ ఆవరణలో విలేకర్లతో మాట్లాడారు. నిధులు ఎవరివైనా అభివృద్ధికి ఖర్చు చేద్దామని, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మంత్రి పదవి రాలేదని అలుగొద్దని, ప్రగతిపై దృష్టి పెట్టాలని, ఆయనను తాము మంత్రిగానే భావిస్తామని, సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి పదవి ఇవ్వాలని కోరారు. జిల్లాలో ఆర్వోబీ పనులు పూర్తయ్యేలా ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి దృష్టి సారించాలన్నారు. అడవి మామిడిపల్లి పనులకు సంబంధించి గత ప్రభుత్వం రూ.18 కోట్లు ఇతర పనులకు మళ్లించిందని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నెమ్మదిగా ఇస్తోందన్నారు. సుదర్శన్‌రెడ్డి చొరవ చూపి గుత్తేదారులకు బిల్లులు ఇప్పించాలని విన్నవించారు. బోధన్‌లో ప్రధాని శంకుస్థాపన చేసిన ఆర్వోబీ, ఆర్‌యూబీ పనులు రైల్వే శాఖే చేపట్టడంతో గడువులోపే పూర్తవుతున్నాయన్నారు.

మంత్రి పేషీపై ఘాటైన వ్యాఖ్యలు

కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నా గుత్తేదారులు తమకు రావడం లేదంటున్నారని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి పేర్కొన్నారు. రోడ్లు, మురుగు కాల్వలు, ఉపాధి హామీ పనులకు కేంద్రమే నిధులు ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్మూర్‌కు నయాపైసా రాకపోవడంతో అభివృద్ధి ఆగిపోయిందని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గౌరవం దక్కడం లేదని, అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టాలన్నా ఇన్‌ఛార్జి మంత్రి అనుమతి కావాలంటున్నారని, ఇదేంటని అడిగితే కలెక్టర్ మౌనంగా ఉంటున్నారని పేర్కొన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కనిపించడం లేదని.. అభివృద్ధికి ఏమాత్రం సహకరించడం లేదన్నారు. సహనం కోల్పోయిన ఆయన మంత్రి పేషీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అమృత్ పథకం పనులపై ప్రభుత్వ సలహాదారుడు సమీక్ష నిర్వహిస్తే తనకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. ఎక్కడ సమావేశాలు, సమీక్షలు నిర్వహించినా ప్రొటోకాల్ పాటించాలని ఎంపీ సూచించారు.

వసతులు చూసి.. బస చేసి

జిల్లా పాలనాధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు మెండోరా మండలం పోచంపాడ్ లోని తెలంగాణ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. వంట గదిలో సరుకుల పరిశీలించి నాణ్యత చూశారు. విద్యార్థులకు స్టడీ అవర్స్ జరుగుతుండగా వెళ్లి ముచ్చటించారు. పదో గరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు.



వసతులు, భోజనం పరిశీలించి రాత్రి బస చేశారు. ఆర్మూర్ ఆర్డీవో రాజగౌడ్, ప్రిన్సిపల్ సురేందర్, ఉపాధ్యాయులున్నారు. - న్యూస్‌టుడే, బాల్కొండ

పల్లె ఓటర్లు.. 8,30,580 మంది

తుది జాబితా విడుదల

న్యూస్‌టుడే, నిజామాబాద్ కలెక్టరేట్: గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. తుది ఓటరు జాబితాను పంచాయతీరాజ్ అధికారులు శనివారం విడుదల చేశారు. ఈ ప్రకారం 27 మండలాల్లో, 545 పంచాయతీలు, 5,022 వార్డుల్లో గ్రామీణ ఓటర్లు 8,30,580 మంది ఉన్నట్లు ప్రకటించారు. మహిళలు 4,43,548, పురుషులు 3,87,017, ట్రాన్స్‌జెండర్లు 15 ఉన్నట్లు వెల్లడించారు. ఈ నెల 13న ముసాయిదా ప్రకటించగా 14 నుంచి 21 అభ్యంతరాలు రాగా వాటిని 26వ తేదీ వరకు పరిశీలించి పరిష్కరించారు. మహిళా ఓటర్లే ఎక్కువగా ఉండటంతో స్థానిక సంస్థల్లో వీరే కీలకం కానున్నారు. పురుషుల కంటే 56,531 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. 27 మండలాల్లోనూ పురుషుల కంటే వీరు ఎక్కువగా ఉండటం గమనార్హం.


కేదారేశ్వరాశ్రమంలో జరిగిన రాష్ట్రీయ హిందూ వాహిని సభలో ప్రతినిధులు

సనాతన ధర్మం కాపాడుకోవాలి

నందిపేట్ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిపేట్ కేదారేశ్వరాశ్రమంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్రీయ హిందూ వాహిని సమ్మేళన మహాసభలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ అయోధ్య మహాపీఠాధీశ్ శ్రీవైదేహి వల్లభ్‌శరణ్ మహరాజ్, జాతీయ అధ్యక్షుడు రమేష్ చంద్ర ద్వివేది, జగద్గురు సామ్రాట్ కల్కీమహరాజ్, అష్టాదశ శక్తిపీఠం, హిందూ శక్తి కన్వీనర్ సరితగిరి పాల్గొని ప్రసంగించారు. సభకు విచ్చేసిన అతిథులను ఆశ్రమ వ్యవస్థాపకులు రాములు మహరాజ్ పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ముందుగా ధ్వజారోహణ, దీప ప్రతిష్ఠాపన చేశారు. సనాతన ధర్మం కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. హిందుత్వాన్ని కాపాడుకోవాలంటే రాజకీయ నేతృత్వం అవసరమవుతుందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. తిరుమలతో పాటు ఏ ఆలయ దర్శనానికి వచ్చినా అన్యమతస్థులు తప్పనిసరిగా రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐక్యమత్యంగా ఉండకపోతే రానున్న రోజుల్లో మరింత బలహీనంగా మారుతామని హెచ్చరించారు. 12 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

16 గేట్ల ఎత్తివేత

శ్రీరామసాగర్, న్యూస్‌టుడే : ఎస్సారెస్పీకి శనివారం ఉదయం 51,420 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా సాయంత్రానికి 75,822 క్యూసెక్కులకు పెరిగింది. 16 వరద గేట్లు ఎత్తి 56,232 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. వరద కాల్వకు నీటి విడుదలను 10 వేల క్యూసెక్కులకు తగ్గించారు. ప్రస్తుతం 80.501 టీఎంసీలు ఉంది. కాకతీయకు 6800, ఎస్కేప్ గేట్లకు 1200, లక్ష్మికి 150, సరస్వతికి 500, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు వదులుతున్నారు.

93 సైబర్ క్రైం కేసులు పరిష్కారం

నిజామాబాద్ న్యాయవిభాగం న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 93 సైబర్ క్రైం కేసులు పరిష్కరించినట్లు న్యాయసేవా సంస్థ కార్యదర్శి పద్మావతి తెలిపారు. రూ.13.45 లక్షల నగదు బాధితులకు ఇప్పించామన్నారు. 64 మోటారు వాహన బీమా కేసుల్లో రూ.4.38 కోట్లు కక్షిదారుల ఖాతాల్లో వేయించామన్నారు. న్యాయసేవా సంస్థ భవన్‌లో జిల్లా జడ్జి కుంచాల సునీత జ్యోతి వెలిగించి లోక్ అదాలత్ ప్రారంభించారు. పట్టువిడుపు ధోరణిలో రాజీ కుదుర్చుకోవాలని సూచించారు. దూరప్రాంతాల్లో ఉంటే వాట్సప్ కాల్‌లో చర్చలు జరుపుకోవాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి కుంచాల సునీత

లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే కేసుల్లో మళ్లీ అప్పీల్స్ ఉండవని బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. సీనియర్ సివిల్‌జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జి గోపీకృష్ణ, మొదటి, రెండో అదనపు కోర్టు మెజిస్ట్రేట్ ఖుష్బూ ఉపాధ్యాయ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌గౌడ్, ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ విజయ్‌కుమార్, రీజనల్ మేనేజర్ మహేశ్వర్ పాల్గొన్నారు.

డీజేలు నిషేధం

నిజామాబాద్ నేరవిభాగం: ప్రజలకు హాని కలిగించే అధిక శబ్దం విడుదల చేసే స్పీకర్లు, డీజేలు నిషేధమని సీపీ కల్మేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 నుంచి వచ్చే నెల 14 వరకు పూర్తిగా అమల్లో ఉంటుందని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జీవో సవరించాకే సర్దుబాటు చేయాలి

నిజామాబాద్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వం జీవో నం.25ని సవరించాకే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, బదిలీ అయిన వారిని రిలీవ్ చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. కొత్త పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి బోధకులను కేటాయించాలన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఏవో ప్రశాంత్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు ఉండేలా చూడాలన్నారు. ఉన్నత బడుల్లో ఆంగ్ల, తెలుగు మాధ్యమాల్లో వేర్వేరుగా బోధకులు ఉండాలన్నారు. సత్యానంద్, సత్యనారాయణ, శంతన్, విజయ్ కుమార్, ఓమాజీ, సుధాం, పెంటన్న తదితరులున్నారు.

4న సెర్చ్ కమిటీ సమావేశం

తెవివి క్యాంపస్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని వర్సిటీలకు ఉపకులపతులను నియమించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇందుకోసం సెర్చ్ కమిటీ(అన్వేషణ)ల సమావేశాలు అక్టోబరు 3, 4 తేదీల్లో సచివాలయంలో ఉన్నాయి. తెలంగాణ వర్సిటీ సెర్చ్ కమిటీ సమావేశం 4న మధ్యాహ్నం జరగనున్నట్లు అధికారులు శనివారం ధ్రువీకరించారు. మేలో ముగ్గురు సభ్యులతో సెర్చ్ కమిటీ ఏర్పాటు చేయగా.. తెవివి నామినీగా ఓయూ విశ్రాంత ఆచార్యుడు సులేమాన్ సిద్ధిఖీ, యూజీసీకి రాజేశ్వర్‌సింగ్ ఛండేల్, ప్రభుత్వ నామినీగా సీఎస్ శాంతికుమారి ఉన్నారు.

పడని ముందడుగు..

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగియడంతో ఉపకులపతుల నియామకాల ప్రక్రియకు కేంద్ర ఎన్నికల కమిషన్(ఈసీ) అనుమతిచ్చింది. సెర్చ్ కమిటీలు నియమిస్తూ ప్రభుత్వం మే 15న ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యర్థుల దరఖాస్తులను సెర్చ్ కమిటీలు పరిశీలించి ఒక్కో వర్సిటీకి ముగ్గురు ఆచార్యుల చొప్పున ఎంపిక చేసి గవర్నర్ ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిస్తుంది. గవర్నర్ ఆమోదం తర్వాత ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులిస్తుంది. మే 21న వీసీల పదవీకాలం ముగియడానికి ముందే కొత్త వీసీల నియామకానికి దరఖాస్తులు స్వీకరించింది. మే నెలాఖరులోపు నూతన వీసీలకు నియామక ఉత్తర్వులు జారీ చేస్తామని అప్పటి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ప్రకటించారు. కానీ, సెర్చ్ కమిటీల సమావేశాల నిర్వహణకు ముందడుగు పడలేదు. ఇప్పుడు సమావేశాలు జరిగితే దసరా నాటికి నూతన వీసీలు కొలువుదీరనున్నారు.

సానుకూల దృక్పథం.. హృదయం పదిలం

ప్రపంచ గుండె దినోత్సవం నేడు

న్యూస్‌టుడే, ఇందూరు ఫీచర్స్

'ఒత్తిడి' ఇప్పుడు అందరి నోటా వినిపిస్తున్న మాట. డిజిటల్ యుగంలో జీవన శైలి మార్పుతో మనిషి ఒత్తిడికి గురవుతున్నాడన్నది ఒప్పుకోవాల్సిందే. అయితే అడపాదడపా ఒత్తిడితో సంభవిస్తున్న మరణాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. అలాంటి మరణాల్లో ఎక్కువ గుండెపోటు బాధితులేనని చెబుతారు. ఇలా చర్చకు తావిస్తున్న ఒత్తిడిని చిత్తుగా ఓడించే శక్తి మనిషికే ఉంటుంది. మనిషి సానుకూల దృక్పథం అలవాటు చేసుకుంటే ఒత్తిడి ఓడిపోవడం ఖాయం. ఫలితంగా గుప్పెడు గుండెను పదిలంగా పెట్టుకోవచ్చు. ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒత్తిడి గురించి తెలుసుకుందాం.

జిల్లాలో..

జిల్లాలో ఒత్తిడితో ముడిపడిన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నవారున్నారు. జిల్లా నుంచి టెక్ రంగంలో ఉద్యోగాలు చేసే వారి సంఖ్య ఎక్కువే. ఉద్యోగులు, ఉపాధి కోసం గల్ఫ్‌కు వెళ్లిన వారు, ప్రముఖ సంస్థల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు.. ఒత్తిడి బారిన పడుతున్నారనే వాదన ఉంది. ఒత్తిడికి గురైతే కుంగుబాటు బారిన పడతారు. అది తీవ్రమైతే ప్రాణాపాయానికి దారి తీస్తుంది. కడుపులో అల్సర్లు, తలనొప్పి, గుండెపోటు, రక్తపోటు, మధుమేహం, చర్మవ్యాధులు, ఆస్తమా, ఒళ్లునొప్పులు, హార్మోన్ల అసమతుల్యం వంటి రుగ్మతలు వేధిస్తాయి. ఈ రుగ్మతలకు ముందు చెమటలు పట్టడం, ఆకలి మందగించడం, లేదా అధికంగా తినడం, గుండె వేగంగా కొట్టుకోవడం, నిద్రలేమి, కండరాల నొప్పి వంటి లక్షణాలు ఉంటాయి.

ఆయా వయసుల్లో ఎదురయ్యే సమస్యలు..

- ఎనిమిదో తరగతి నుంచి దాదాపు టీనేజీ పూర్తయ్యే వరకు ఐఐటీ, నీట్ వంటి చదువులతో ఒత్తిడి
- తర్వాత ఉద్యోగ స్థిరత్వం కోసం ఆరాటం
- 25 ఏళ్లు పైబడ్డాక వివాహ సంబంధాలు, కుటుంబ నిర్మాణం, పిల్లలు వారి చదువులు వంటి బాధ్యతలు
- 40 ఏళ్లలో సొంతింటి నిర్మాణం
- 50 ఏళ్లు వచ్చాక పిల్లలను స్థిరపరచడం, వారి వివాహాలు
- 60 ఏళ్లు పైబడిన తర్వాత ఒంటరితనం, వృద్ధాప్య ఆరోగ్య సమస్యలు

ఇలా చేస్తే మేలు..

వారాం

★ వారానికి నాలురోజులైనా వ్యాయామం చేయాలి. ★ శరీరాన్ని చెమట పట్టిస్తే ఒత్తిడి హార్మోన్లు పనిచేసే తీవ్రత తగ్గుతుంది. తాల్లో ఫోన్లను దూరం పెట్టి పిల్లలు, కుటుంబ సభ్యులతో సరదాగా గడపాలి. ★ ఇష్టమైన క్రీడలు ఆడాలి. ★ ఏ వయసులో ఉన్నా బాల్యంలోకి ప్రవేశించాలి. ★ మధురమైన జ్ఞాపకాలు నెమరువేసుకోవాలి. ★ పనిని బాధ్యతగా భావించాలి.. భారంగా భావిస్తే ముప్పు. ★ ప్రకృతి ధర్మాన్ని పరిశీలిస్తుండాలి.

యోగాతో ప్రయోజనం

యోగాతో ఒత్తిడిని జయించే వీలుంది. ఒత్తిడి, మానసిక స్థాయిని బట్టి గురువుల శిక్షణలో సాధన చేస్తే ప్రయోజనముంటుంది. దీర్ఘకాలిక సాధన అవసరం. ఒంటి నుంచి చెమటను బయటకు పంపే శారీరక శ్రమ తప్పనిసరి. సమతుల ఆహారం తీసుకోవడమూ ముఖ్యమే.


- సాయిలు, యోగా థెరపిస్టు

రెండు జిల్లాల్లో వివరాలు ఇలా...

వ్యాధి	నిజామాబాద్	కామారెడ్డి
రక్తపోటు	75,068	68,752
మధుమేహం	34,476	44,654

- నిజామాబాద్ జనాభాలో మధుమేహం 2 శాతం, రక్తపోటు 4.5 శాతం ఉండగా.. కామారెడ్డిలో మధుమేహం 4.4 శాతం, రక్తపోటు 6.8 శాతం ఉంటుందని అంచనా.
- దేశంలో సంభవించే మరణాల్లో 27 శాతం హృద్రోగ సమస్యలేనని అధ్యయనాలు చెబుతున్నాయి.
- 30-40 ఏళ్ల మధ్య వయస్కుల్లో గుండెపోటు ప్రమాదం పెరిగిందని చెబుతున్నారు.





బస్సు.. కిక్కిరిసి..

పురుషులు బస్సుల్లో వెళ్లాలంటే ఓ యుద్ధమే చేయాల్సి వస్తోంది. నిజామాబాద్ ప్రధాన బస్టాండులో తీసిన ఈ చిత్రాలే నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తేవడంతో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. పురుషులకు సీట్లు దొరకని పరిస్థితి. అలాగని సర్వీసులు పెంచడం లేదు. ఉన్న వాటిల్లోనే కిక్కిరిసి వెళ్లాల్సి వస్తోంది. బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో గ్రామీణులు దుస్తులు, ఇతర సామగ్రి కొనుగోలుకు జిల్లా కేంద్రానికి వస్తున్నారు. దూరం నుంచి బస్సొస్తే చాలు ఎదురెళ్లి ప్రమాదకరంగా కిటికీల్లో నుంచి దూరుతున్నారు. యువకులు కుస్తీ పడి సీటు పట్టుకుంటుండగా వయసు మీద పడ్డవారు నిల్చొనే ప్రయాణించాల్సిన పరిస్థితి. 50 సీట్లుంటే 100 మందికి పైగా ఎక్కుతుండటంతో టికెట్ తీయడం కష్టమవుతోందని, గమ్యస్థానాలకు గంట, అరగంట ఆలస్యంగా వెళ్లాల్సి వస్తోందని డ్రైవర్లు, కండక్టర్లు వాపోతున్నారు. పండగల పూటైనా సర్వీసులు పెంచాలని ఆర్టీసీ అధికారులను వేడుకుంటున్నారు.

- ఈనాడు, నిజామాబాద్


ప్లాట్‌ఫాంపైకి బస్సు రాగానే చుట్టుముట్టిన ప్రయాణికులు


కిటికీల్లో నుంచి ప్రమాదకరంగా దూరుతూ..



వనితా... ఘనత

అ'ద్వితీయం'



డీజీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న రజనీ

నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: పోలీసు వృత్తి ఆషామాషీ కాదు. అందులో మహిళ ఉద్యోగం చేయడం మరింత సవాలు. జిల్లా కేంద్రానికి చెందిన రజనీ 2018లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. నాటి నుంచి నిజామాబాద్ ఒకటో ఠాణాలో విధులు నిర్వర్తిస్తున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలు పక్కాగా నిర్వర్తిస్తూ మన్ననలు పొందుతున్నారు. ఇటీవల ఉద్యోగులకు రాష్ట్ర పోలీసు శాఖ పోటీలు నిర్వహించింది. ఠాణాల్లో ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచడం, బాధితులతో మర్యాదగా మాట్లాడటం అంశంలో రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచి డీజీపీ నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఒకటో ఠాణా పరిధిలో జులై, ఆగస్టులో 400 కేసుల వివరాలు పోర్టల్‌లో పొందుపరిచారు. సంబంధిత కేసుల సమాచారం నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

ఈ అతివలు అందరిలా కాదు. తాము ఎంచుకున్న వృత్తిలో భిన్నంగా పనిచేసి పేరు తెచ్చుకున్నారు. పనిలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించుకుంటూ ముందుకు సాగారు. అప్పగించిన బాధ్యతలు నిబద్ధతతో నిర్వర్తించి ప్రశంసలు అందుకున్నారు. ఒకరు పోలీసు శాఖలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిస్తే.. మరొకరు తొలిసారి ఎస్‌జీఎఫ్ మహిళా కార్యదర్శి కాగా.. ఇంకొకరు రాష్ట్రస్థాయిలో ఉత్తమ పీడీ పురస్కారం అందుకున్నారు.

రాష్ట్రంలో ఉత్తమ పీడీ



ఇందూర్ సిటీ, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో 2015లో పీడీగా విధుల్లో చేరిన బాలమణి ఈ నెల 5న రాష్ట్రస్థాయి ఉత్తమ పీడీగా ఎంపికయ్యారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటి వరకు ఆమె సారథ్యంలో 250 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి టోర్నీల్లో పాల్గొని పతకాలు సాధించారు. ఎన్‌సీసీ అధికారిగా ఎంతో మంది కేడెట్లను తయారు చేశారు. దిల్లీలో నిర్వహించిన 11 గణతంత్ర పరేడ్‌లకు, 10 తల్ సైనిక్, ఎన్‌సీసీ శిబిరాలకు విద్యార్థులను సిద్ధం చేశారు. ఇటీవల సింగపూర్‌లో నిర్వహించిన యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలోనూ ఓ విద్యార్థిని పాల్గొన్నారు.

తొలి మహిళా కార్యదర్శి



నిజామాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఆటల్లో పురుష వ్యాయామ ఉపాధ్యాయులదే ఆధిపత్యం. మహిళా పీఈటీలు తక్కువగా ఉంటారు. అలాంటిది నిజామాబాద్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్)కు ఓ మహిళ కార్యదర్శి ఎంపిక కావడం ఇదే తొలిసారి. నాగమణిది మెండోర మండలం పోచంపాడ్. ఆమె కబడ్డీలో జాతీయ క్రీడాకారిణి. 1987లో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఎక్కడ పనిచేసినా విద్యార్థులను ఆటల్లో మెరికలుగా మారుస్తున్నారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పదవికి ఎంతో పోటీ ఉన్నా ఆమెకు అవకాశం దక్కింది. ఈ ఏడాది విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల, మండల, జిల్లా స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం వీరి బాధ్యత. పీఈటీలను సమన్వయం చేసుకొని విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని ఆమె చెబుతున్నారు.



మాట్లాడుతున్న ఐడీసీఎంఎస్ ఛైర్మన్ తారాచంద్‌నాయక్

అసైన్డ్ భూములకు సహకార రుణాలు

డిచ్‌పల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి అండగా ఉంటుందని. ఇకనుంచి అసైన్‌మెంట్ భూములున్న రైతులకు సహకార సంఘాల ద్వారా రుణాలు ఇవ్వనున్నట్లు ఐడీసీఎంఎస్ ఛైర్మన్ తారాచంద్‌నాయక్ తెలిపారు. శనివారం డిచ్‌పల్లి మండలం రాంపూర్‌లో సొసైటీ మహాజన సభను ఆయన అధ్యక్షతన నిర్వహించారు. గతంలో ఎన్నడూ ఇవ్వని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని.. వీటికి సంబంధించిన ఉత్తర్వులు డీసీసీబీ నుంచి వచ్చాయని చెప్పారు. ప్రస్తుతం రుణమాఫీ పొందినవారితోపాటు, కొత్త రైతులకు ఎకరానికి రూ.30 వేల రుణం ఇస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం సంఘ సభ్యత్వం కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు సభ ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

30 నుంచి టీజీఐసెట్ కౌన్సెలింగ్

నిజామాబాద్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో ప్రవేశానికి టీజీఐసెట్ ప్రత్యేక కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుందని జిల్లా సమన్వయకర్త నరేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30న స్లాట్‌బుకింగ్ చేసుకొని అక్టోబర్ 1న ఎంపిక చేసుకున్న సహాయ కేంద్రంలో ధ్రువపత్రాల పరిశీలనకు రావాలన్నారు. అక్టోబర్ 1, 2 తేదీల్లో వెబ్‌ఆప్షన్లు ఎంపిక చేసుకోవాలని, సీట్ల కేటాయింపు అక్టోబరు 4న ఉంటుందని పేర్కొన్నారు.

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యూజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ ముగ్ధులవుతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ విశేషాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి





సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందతీరాలకు చేర్చుతున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీజగత్తులో విహారాన్ని ఆస్వాదిస్తున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుకు తెచ్చే మోషన్ క్యాప్చర్, వర్చువల్ షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద వీక్షణాలతో పండగల వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.



రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

మరిన్ని వివరాలకు..
www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.



పూర్వ విద్యార్థులతో ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి, అధ్యాపకులు

ఎంతో ఇచ్చింది.. కొంతైనా తిరిగిద్దాం

నిజామాబాద్ విద్యావిభాగం, సుభాష్‌నగర్, న్యూస్‌టుడే: గిరిరాజ్ కళాశాల సాధారణ విద్యార్థిని క్రమశిక్షణ, నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దే విద్యాలయం, తమకు ఎంతో ఇచ్చిన కళాశాలకు కొంతైనా తిరిగిచ్చి మరింత మందిని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేలా ప్రోత్సహిద్దామని పూర్వవిద్యార్థులు పిలుపునిచ్చారు. అలుమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో 1956 - 2023 వరకు చదివిన పూర్వవిద్యార్థులతో కళాశాల ప్రాంగణంలో శనివారం సమ్మేళనం నిర్వహించారు. సభాధ్యక్షుడు ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుందని, విద్యార్థులకు మెరికల్లా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. కళాశాలలో 26 తరగతి గదులతో కొత్త భవనం నిర్మిస్తున్నామన్నారు. నూతన భవనాల నిర్మాణానికి సహకారం కావాలన్నారు. త్వరలోనే న్యాక్ గుర్తింపునకు వెళ్తోందని, ఈ లోపు మౌలిక వసతులకల్పనకు ముందుకు రావాలని కోరారు. అంతకుముందు విద్యార్థిని శ్రీజ స్వాగత నృత్యం అకట్టుకుంది. కమిటీ చేపట్టిన పనులు, భవిష్యత్తు అవసరాలను సమన్వయకర్త స్వామి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అలుమ్ని కమిటీ వెబ్‌సైట్లో చేరేందుకు, ఆర్థికసాయం అందించేందుకు రూపొందించిన రెండు క్యూఆర్ కోడ్‌లను ఆవిష్కరించారు.

విరాళాలు అందజేత: కళాశాల అభివృద్ధిలో భాగమయ్యేందుకు అవకాశమిచ్చినందుకు న్యాయవాదులు రాజేందర్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. చెరో రూ.25 వేలు అలుమ్ని అసోసియేషన్ సమన్వయకర్త స్వామికి అందజేశారు. విశ్రాంత అధ్యాపకులు రవీంద్రనాథ్, శ్రీనివాస్, తెలంగాణ శంకర్, జీజీసీ హెల్పింగ్‌హ్యాండ్స్ ప్రతినిధులు ఆర్థికసాయం చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Dealership Opportunity with Tata Pravesh. Unlock potential with endless Opportunities for Success and Growth. Call: 9848103012, 9059048480.

BUSINESS OFFER

అత్యధిక సంపాదన మీకు ఉన్న పరిచయాలే పెట్టుబడిగా Star Health Ins. లో Advisor గా చేరి అత్యధికంగా సంపాదించండి. సంప్ర॥ పురుషోత్తం MA, 25 Yrs, Exp. in LIC. ✆: 9440090523.

మహిళలు, నిరుద్యోగులు, చిన్న పెట్టుబడితో హోమ్ బేస్డ్ ప్రోడక్ట్స్ బిజినెస్ ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ✆ 7013544075, 7842877904.

SAREES

మావద్ద కంచి, ఆరణి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా, సూరత్ ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

BUILDING CONSTRUCTION

అపార్ట్‌మెంట్ సెల్లార్, షాపింగ్ కాంప్లెక్స్ సెల్లార్, మట్టి తీయాలన్న, ఫిల్లర్ ఫుట్టింగ్‌లు తీయాలన్న, బిల్డింగ్ డిస్‌మెంటల్ చేయాలన్న. ✆ : 9959457777, 9951847771.

EDUCATION

రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D&B-ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc (నర్సింగ్), GNM. Ph:8866977112, 339

FINANCIAL SERVICES

CHITS

Spot Finance on any Property Plots, Flat Etc & Commitment Chits From 5Lakhs to 5Cr. Ph: 7075075689, 6302822638

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PERSONAL CLASSIFIEDS

ముఖ్య గమనిక

2011-2013 వరకు ఉన్న పేషంట్లకు సంబంధించిన Case Sheets తీసివేయుచున్నాము. ఎవరైన తమవారికి సంబంధించిన Case Sheet కావాలి అనుకుంటే 7 రోజులలో సాయి సంజీవిని హాస్పిటల్‌కు వచ్చి తీసుకెళ్లగలరు.

గమనిక: పైన తెలిపిన ప్రకటన Medico Legal, జనన మరియు మరణాలకు సంబంధించిన Case sheets లకు వర్తించదు.

ఇట్లు: **సాయి సంజీవిని హాస్పిటల్ యాజమాన్యం**
11-8-99/44/A(8), నర్సింహాపురి కాలని, కొత్తపేట, హైదరాబాద్-500035. Ph: 9248019460 / 8897161616, 040-24039012-16

CHANGE OF NAME

I, D. ROHITH S/o. DHONDI SRINIVAS, R/o. H.No. 5-11-543, Yellammagutta, Nizamabad, Telangana., have changed My Name as DHONDI ROHITH KUMAR S/o. DHONDI SRINIVAS as per Aadhar Card.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు (TG No.1) Hyd. వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 8247501163, 9160691122.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

FLAT FOR SALE

NZB Town ,Vinayak Nagar, 3BHK SRI SAI NILAYAM Flat No. 310, N/F, 1243 Sft. With Cup Board & Car Parking ✆: 8919304578, Rs. 36 Lakhs.

నూతనంగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 2BHK Flats అమ్మబడును. సంప్ర॥ శ్రీ గణేష్ రెసిడెన్సీ, శ్రీనగర్ కాలోనీ, వినాయక్‌నగర్, నిజామాబాద్. ✆: 7422998999.

వినాయక్‌నగర్, శ్రీసాయి నిలయం అపార్ట్‌మెంట్ 3rd Floor, 2 BHK అమ్మకానికి/ అద్దెకు ఇవ్వబడును. ఫ్లాట్ నెం. 304., Full Furnished @ 30.5 Lakhs., సంప్ర॥ ✆: 9553564016.

HOUSE FOR SALE

NZB, **ఖలీల్‌వాడిలో** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదురు సందులో 211 గజాల (హాస్పిటల్) ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 9849172250.

LAND FOR SALE

అరఎకరం భూమి (2420 గ॥) గేటెడ్ కమ్యూనిటీ మరియు మామిడి చెట్లుతో జప్తుర్ల తరువాత ఈస్ట్/ వెస్ట్/ సౌత్ 3 రోడ్ల ఫేసింగ్‌తో వెంటనే అమ్మకం. సంప్ర: 98663 11583.

గూపన్‌పల్లి గ్రామం ప్రక్కన కేశ్‌పూర్ గ్రామంలో రైతువేదిక ప్రక్కన 33 Ft. రోడ్డు అనుకొని ఎకరం పైన స్థలం అమ్మకానికి కలదు. ✆ : 9908805334.

నిజామాబాద్ జిల్లా బోధన్ టు చందూర్ మెయిన్ రోడ్ కి కాలువ ప్రక్కన గనుపూర్ శివారులో 18 ఎకరాల వ్యవసాయ భూమి (శ్యామ్స్ ఎస్టేట్), బోర్ నీటి వసతితో, ఒకే ప్లాట్ ఫెన్సింగ్‌తో అమ్మకమునకు కలదు. నో బ్రోకర్లు, సం. ప్ర. 9948275369, Whatsapp. 9542253912.

PLOT FOR SALE

Plot for Sale on 100 ft. Road, East facing 908 yrds (65x130) Indrapur, NZB. Contact ✆: 9440533433.

For Sale Plat 200 Sq. Yards, NZB. 30 LK only,. Contact: 9490207768.

Open Plot for Sale 22x60 South Road 146 Yards, Back side RamRaj Cotton, Vinayak Nagar, Hyd 2 Bit Road, NZB. ✆: 7794090551.

HMDA కొంపల్లి మేడ్చల్ ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో రైల్వేస్టేషన్ మరియు హైవేకి దగ్గరలో ఇండ్ల ప్రక్కన అమ్మబడును. Ph: 8712896467

నిజామాబాద్, మారుతి నగర్ వెనుక న్యూహౌసింగ్ బోర్డుకు ఎదురుగా లేఅవుట్ గల ఈస్ట్ & సౌత్ 312 గ॥ మరియు సౌత్ ఫేజ్ 306 గ॥, రెండు ప్లాట్లు అమ్మబడును. ✆: 9493711066.

PROPERTY FOR SALE

నిజామాబాద్ నుండి 12 KM దూరంలో తిర్మన్‌పల్లి గ్రామంలో 3000 గజాల ఫాం హౌస్, ఎర్రచందనం, టేకు, శ్రీగంధం A1 ఇల్లుతో సహా అమ్మకానికి కలదు. ✆: 8978737196.

AGRICULTURE LANDS

Agriculture Land for Sale 14+Acres in LAKHORA Village, Fertile Soil, Good Water, Perfect for FARM HOUSE (or) Agriculture. ✆ : 8331007002.

TO LET

COMMERCIAL

నిఖిల్‌సాయి హోటల్, X రోడ్ దగ్గర, తిరుమల థియేటర్ మెయిన్ రోడ్‌లో, 1వ అంతస్తు 5 రూమ్స్, 2వ అంతస్తు 13 రూమ్స్, (పెంట్ హౌస్) కమర్షియల్ & రెసిడెన్సీ కొరకు అద్దెకు ఇవ్వబడును. ✆: 7013287818.

JOBS

Wanted Computer Operator, Preference: Legal Knowledge, Short hand/Type Higher. Contact: 9010492786, Call between 6 PM to 8 PM.

Prakash Hyundai Nizamabad Requires Below Staff: Spares Parts Manager: 5-6 Yrs Exp., Spares Parts Assistant: 2 Yrs Exp., Contact: 9133311667 (Whatsapp), Email: hrprakashyundai@gmail.com

E. Biomagnet Mattresses Sales Wanted Male & Females Age: 18 Above only. Quali: Degree, Part time & Full Time, Private & Govt. Jobers also Eligible, Contact. Cell: 9121601155.

Require Nursing Staff, Lab Technician, Baby care taker, Driver & Senior OT Technician, NZB. ✆ : 8096616542, 8317619203.

KFC Hiring part / Full Time Jobs in Hyderabad (Manikonda, Kapil Towers) SSC Pass 18yrs above Male / Female Sal : 15000/- with Accommodation Cont: 8688442326, 8885949720.

Wanted Team/ Individual of Sales Persons in Rajyog Paints with Min. 3 Yrs Exp. in Paint Industry. Areas: MNCL, ADBD, PDPL, NRM, MHBD, KMNR, TNG, RR Dist VKB, MBNR & Hyd. Emil: rupesh@rajyogpaints.com, 9100112517.

నిజామాబాద్‌లో ఉన్న స్కూల్‌లో మరియు ఇంట్లో పని చేయుటకు ఆయమ్మలు కావలెను. జీతం : 9000/- Contact: 8897636892.

TSKC & Career గైడెన్స్ & ప్లేస్‌మెంట్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న Spot Job Mela కోసం స్టార్ పవర్ డిజిటల్ టెక్నాలజీలో టీమ్ లీడర్స్ (3), ప్రాసెస్ అసోసియేటివ్ (30), సిస్టమ్ ఆపరేటర్ (4) కావలెను. తేది: 30-09-2024, స్థలం: PG-1 రూమ్, PG బ్లాక్, 10.30 AM. సంప్ర॥ ✆: 9640011779, 9059344379.

PART TIME JOB: పార్ట్‌టైంగా కేవలం 12 రోజులు పనిచేయుటకు ఇంటర్/ డిగ్రీ స్టూడెంట్స్ కావలెను. ఆసక్తి గలవారు ఆధార్‌కార్డ్, ఫోటో, స్టడీ సర్టిఫికేట్‌తో నేరుగా సంప్రదించండి. Inter: 400/ Day, Degree: 500/ Day. సం॥ అనఘా లక్ష్మీ షాపింగ్ మాల్, ఆర్.పి. రోడ్, నిజామాబాద్.

డిజిటల్ ప్రింటర్స్ నందు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. హైదరాబాద్‌లో Min. Comp. నాలెడ్జ్ ఉండవలెను. పురుషులు మాత్రమే సంప్రదించండి. ✆ 9989374446.

న్యూ రాయల్ ఎన్‌ఫీల్డ్ డీలర్‌షిప్ NZB. అనుభవం గల మెకానిక్స్, టెక్నీషియన్స్ కావలెను. సాలరీ 10 వేలు/ 15 వేలు + ఇన్సెంటివ్స్, దేవి ఆటోమొబైల్స్. ✆ : 7207013435.

బాన్సువాడ LAXMI TVS నందు పని చేయుటకు అనుభవంగల మెకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 9550370404.

NZB మెడికల్ ఏజెన్సీలో కంప్యూటర్ నాలెడ్జ్ గల కంప్యూటర్ ఆపరేటర్లు, అనుభవం గల సేల్స్ బాయ్స్ కావలెను. 35 సం॥లోపువారు., సంప్ర॥ 8881699999.

విక్రమ్ హాస్పిటల్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ మరియు సీనియర్ నర్సింగ్ ANM/GNM స్టాఫ్ డే/నైట్ కావలెను. Call : 6300851096

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

హైదరాబాద్‌లో 24 గంటలు ఇంటి వద్దనే ఉంటూ ఇంటిపని లేదా చిన్నపాపను చూసుకొనుటకు హిందీ, తెలుగు భాష వచ్చిన మహిళ కావాలి. జీ: 18,000/- ✆ 7670979317.

LAXMI-TVS **నిజామాబాద్** 2 వీలర్ షోరూంలో పనిచేయుటకు సర్వీస్ అడ్వయిజర్స్, వర్క్‌షాప్ మేనేజర్స్ కావలెను. సాలరీ: 10K-25K. ✆: 9502363435.

MARKETING/ SALES

మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. P/F టైం, జీ/కమీషన్: నెలకు 1 లక్ష రూ॥ వరకు సంపాదన. రియల్ ఎస్టేట్ కంపెనీ Hyd. కోకాపేట్, మోకిలా, శంకర్‌పల్లిలో విల్లాస్, ప్లాట్స్ సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కమీషన్+ 2 వీలర్+ రూం+ భో॥+ డ్రెస్ ఫ్రీ. అనుభవం లేకున్నా. ✆ 7416396781.

FACULTY/ TEACHERS

Wanted Teachers to Teach Nursery to 7th Class (E/M). All Subjects, Sub incharges, Vice Principal. Contact: (Saloora, Bodhan). ✆ : 9948378237.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

మోపాల్, న్యూస్‌టుడే: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు విజయం కోసం ప్రయత్నించాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. శనివారం మంచిప్ప జడ్పీహెచ్‌ఎస్‌లో ఎస్‌జీఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో వంటశాల, మరుగుదొడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఎస్‌జీఎఫ్ రెజ్లింగ్ పోటీలకు ఉమ్మడి జిల్లాలోని 50 పాఠశాలల నుంచి 250 మల్లయోధులు హాజరై తలపడ్డారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, యాదగిరి, సొసైటీ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి నాగమణి తదితరులు ఉన్నారు.



ఉమ్మడి జిల్లా రెజ్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



ఎంపికైన క్రీడాకారులతో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు

జోనల్ అథ్లెటిక్ పోటీలకు 23 మంది విద్యార్థులు

సిరికొండ, న్యూస్‌టుడే: జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలకు చెందిన 23మంది విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ ప్రశాంత్ తెలిపారు. ఈ నెల 25న సుద్దపల్లిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటి 30వ తేదీన హైదరాబాద్‌లో జరిగే జోనల్‌స్థాయికి ఎంపికయ్యారన్నారు. క్రీడాకారులను శనివారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు భోజారాం, సిబ్బంది అభినందించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నిజామాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని భారాస నాయకులను మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం పరామర్శించారు. కొత్తాపేట్ మాజీ సర్పంచి రామాగౌడ్, మల్కాపూర్(ఏ)లో పార్టీ కార్యకర్త గురురాజ్ తల్లి, గుండారంలోని రాజు తండ్రి ఇటీవల మరణించగా కలిసి ధైర్యం చెప్పారు. కేశాపూర్‌లో మాజీ సర్పంచి లలిత ఇంటి పైకప్పు కూలి ఆమె కాలిపై పడడంతో మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు బాజిరెడ్డి జగన్, పార్టీ మండలాధ్యక్షుడు మధుకర్‌రావ్, నాయకులు అశోక్, గోపాల్‌రెడ్డి, అక్బర్, స్వామి, లక్ష్మణ్‌రావ్ తదితరులున్నారు.



పార్టీ కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ప్రవేశాలకు మరో అవకాశం

నిజామాబాద్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: డీఈఈసెట్-2024లో ఉత్తీర్ణత సాధించి గతంలో ధ్రువపత్రాల పరిశీలనకు గైర్హాజరైన అభ్యర్థులకు అక్టోబర్ 1న మరోసారి అవకాశం కల్పించినట్లు డైట్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ శనివారం ప్రకటనలో తెలిపారు. పరిశీలన కేంద్ర వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు. నాలుగో తరగతి నుంచి ఇంటర్ వరకు బోనాఫైడ్లు, పది, ఇంటర్ మార్కుల మెమోలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. మరింత సమాచారానికి 9177421285 నంబరులో సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి కవితా పోటీలకు ఎంపిక

నిజామాబాద్ గ్రామీణం : గుండారం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కృష్ణవేణి జిల్లా స్థాయి కవితా రచన పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. నగరంలో నిర్వహించిన యువజనోత్సవాల్లో 'ఓ యువతా మేలుకో' అనే కవిత రాసి విజేతగా నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు అమర్‌నాథ్ పేర్కొన్నారు. త్వరలో హైదరాబాద్‌లో జరిగే పోటీలకు హాజరవుతున్న విద్యార్థిని శనివారం పాఠశాలలో అభినందించారు. అహల్యా, శ్రీపాద్, గిరిధర్, దస్తగిరి, ఆరోగ్యరాజ్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలకు సన్మానం

తెవివి క్యాంపస్, న్యూస్‌టుడే: తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అవార్డు అందుకున్న తెవివి ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ అధ్యాపకులు వాసం చంద్రశేఖర్, మావురపు సత్యనారాయణరెడ్డిని శనివారం అధ్యాపకులు సన్మానించారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో చేసిన అత్యుత్తమ పరిశోధనలకు ఈ పురస్కారాలు అందుకున్నట్లు విభాగాధిపతి శిరీష అన్నారు. కార్యక్రమంలో పున్నయ్య, నాగరాజు, అపర్ణ, నర్సయ్య, రమ్యశ్రీ, పరిశోధక విద్యార్థులు అర్చన, మీనా తదితరులు పాల్గొన్నారు.

పునఃమూల్యాంకనానికి దరఖాస్తు చేసుకోవాలి

తెవివి క్యాంపస్: తెవివిలో గత ఆగస్టులో జరిగిన పీజీ బ్యాక్‌లాగ్ పరీక్షల జవాబుపత్రాల పునఃమూల్యాంకనానికి అక్టోబరు 1 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సీవోఈ ఆచార్య అరుణ శనివారం ప్రకటనలో తెలిపారు. ఒక్కో పేపర్‌కు రూ.500 చెల్లించాలన్నారు.

3న బతుకమ్మ ఉత్సవం

తెవివి క్యాంపస్: తెవివిలో అక్టోబరు 3న బతుకమ్మ ఉత్సవాన్ని కంప్యూటర్ సైన్స్ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఉమెన్ సెల్ డైరెక్టర్ భ్రమరాంబిక శనివారం ప్రకటనలో తెలిపారు. బోధన, బోధనేతర మహిళా ఉద్యోగులు పాల్గొనాలని కోరారు.

నిజామాబాద్

• నిజామాబాద్ అర్బన్ • నిజామాబాద్ రూరల్ • బోధన్ • బాన్సువాడ

నిరసన జయప్రదానికి పిలుపు

ఖలీల్‌వాడి : తిరుపతి లడ్డూను కల్తీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీసినందుకు నిరసనగా ఆదివారం ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన చేపడుతున్నట్లు తెదేపా మాజీ పార్లమెంట్ అధ్యక్షుడు యాదాగౌడ్ పేర్కొన్నారు. నిరసన కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సత్యనారాయణ, నరసింహారావు, రాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన తెదేపా నాయకులు

సత్కారం

ఖలీల్‌వాడి : మంచాల శంకరయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా భగవద్గీతలు పంపిణీ చేస్తున్నందుకు ట్రస్ట్ ఛైర్మన్ జ్ఞానేందర్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ పోర్ట్ సిటీ ప్రతినిధులు శనివారం సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు కిషన్‌రావు, పూర్వ గవర్నర్ వీరేశం, నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, నరేందర్ తదితరులు ఉన్నారు.



మంచాల జ్ఞానేందర్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

మేమున్నాం.. మీకు తోడుగా..

94408 85670
80085 74007
98850 93048

మురుగు తొలగింపు

నవీపేట, న్యూస్‌టుడే: నవీపేటలోని ప్రధాన ప్రాంగణం ఆవరణలో మురుగు నిలిచిందని 'ఈనాడు' 'మేమున్నాం..మీకు తోడుగా' లో సమస్య ప్రచురితమైంది. పంచాయతీ కార్యదర్శి రవీంద్రనాయక్ స్పందించి శనివారం సిబ్బంది చేత పరిసరాలు శుభ్రం చేయించారు. అనంతరం బ్లీచింగ్ పౌడర్ చల్లారు.



సమస్య: కోటగల్లీ మైసమ్మ ఆలయ పరిసరాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రోడ్డుపై వెళ్లాలంటేనే భయమేస్తోంది. **- మోహన్, కోటగల్లీ**

సమాధానం: కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. **- సునీల్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు, జోన్-2**

సమస్య: అర్గుల్ వద్ద జాతీయ రహదారి పక్కనున్న దాబా హోటళ్ల వద్ద వాహనాల రద్దీతో రోడ్డు పక్కన మట్టి పేరుకుపోయి వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతుంది. **- సాగర్, స్థానికుడు, అర్గుల్**

సమాధానం: ప్రతిసారి ఎన్‌ఎచ్‌ఏఐ సిబ్బంది హోటళ్ల యజమానులకు హెచ్చరికలు జారీ చేసి మట్టి పేరుకుపోయిన చోట తొలగించేలా చూస్తాం. **- వీరబాబు, టోల్‌ప్లాజా మేనేజర్, ఇందల్వాయి.**

సమస్య : బోధన్ చెక్కిక్యాంపులో మురుగు కాల్వలో వ్యర్థాలు పేరుకున్నాయి. **- శంకర్, చెక్కిక్యాంపు**



పరిష్కారం : ఈ సమస్యను శానిటరీ జవాన్ గ్రాబియెల్ దృష్టికి తీసుకెళ్లగా కార్మికులను నియమించి శుభ్రం చేయించారు.

న్యూస్‌టుడే, బోధన్, జక్రాన్‌పల్లి, నిజామాబాద్ అర్బన్

నగరంలో హత్య

నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: మూడో ఠాణా పరిధిలో ఓ వ్యక్తి హత్యకు గురయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. నవీపేట్‌కు చెందిన గణేశ్(30) చెత్త కాగితాలు పోగు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. రోజూలాగే శనివారం రాత్రి రైల్వేస్టేషన్ వెనక ప్రాంతంలో చెత్త సేకరణకు వచ్చాడు. గుర్తు తెలియని వారు ఆయన మెడకు తాడు బిగించి చంపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హత్య చేసింది ఎవరు, హత్యకు గల కారణాలు ఏంటి అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో మహేశ్ తెలిపారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: నగరంలోని ఓ ప్రముఖ బార్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. మద్యం నాణ్యతను పరిశీలించినట్లు సమాచారం. మద్యం కల్తీ అయ్యిందా? లేదా? నాణ్యత ప్రమాణాలు పాటించారా? అనేది వెల్లడించలేదు.

రాగి తీగలు, ఆయిల్ చోరీ

చందూర్ : చందూర్‌లో శుక్రవారం రాత్రి దుండగులు ఓ పొలం వద్ద ఉన్న నియంత్రిక నుంచి రాగి తీగలు, ఆయిల్ చోరీ చేశారని బాధితులు తెలిపారు. విద్యుత్తు అధికారులకు సమాచారం అందించామని చెప్పారు.

ఇసుక డంపు వేలం

పోతంగల్ : పోతంగల్ మంజీర నదిపై నిర్మించిన రెండో వంతెన సమీపంలో జప్తు చేసిన 60 ట్రిప్పుల ఇసుక డంపునకు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వేలం వేశారు. పోతంగల్ గ్రామానికి చెందిన వినోద్ అనే వ్యక్తి రూ.66 వేలకు దక్కించుకున్నారు.

ఆరోగ్య ఉపకేంద్రాలు అద్దె భవనాల్లోనా?

న్యూస్‌టుడే, ధర్పల్లి

ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు లేక అవస్థలు తప్పడం లేదు. ఇరుకు గదులతో గర్భిణులు, బాలింతలు, సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారు.

అవస్థలనేకం..

ధర్పల్లి, సీతాయిపేట్ తండాలకు కలిపి ధర్పల్లిలోనే గతంలో రెండు ఆరోగ్య ఉపకేంద్రాలు ఏర్పాటు చేశారు. 5 వేల మందికి ఒక ఏఎన్‌ఎం, వేయి మందికి ఒక ఆశా వర్కర్ ఉండాలి. కానీ రెండు కేంద్రాల పరిధిలో నలుగురు ఆశా వర్కర్ల స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

కిరాయి చెల్లించలేక..

ధర్పల్లి-ఏ ఉపకేంద్రం సేవలను రెండేళ్ల వరకు అద్దె భవనంలో అందించగా అద్దె చెల్లించలేమని సిబ్బంది తెలపడంతో మహిళా గ్రామ సంఘం భవనంలోకి మార్చారు. అప్పటి నుంచి ఇరుకుగా ఉన్న భవనంలోనే సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులోనే చిన్నారులకు, గర్భిణులకు వైద్యం అందిస్తున్నారు. ధర్పల్లి-బీ ఆరోగ్య ఉపకేంద్రాన్ని సీతాయిపేట్‌లో పాత అంగన్‌వాడీ భవనంలోకి మార్చారు. దీంతో రెండు తండాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ధర్పల్లిలో ఆరోగ్య ఉపకేంద్రాలకు సొంత భవనాల కోసం స్థలం కేటాయించడం లేదు.



ధర్పల్లిలోని మహిళా గ్రామ సంఘం భవనంలో ఆరోగ్య ఉపకేంద్రం

ఇబ్బందులు తప్పడం లేదు..

..లావణ్య, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు, ధర్పల్లి

ధర్పల్లిలో ఆరోగ్య ఉపకేంద్ర భవనం లేకపోవడంతో మహిళా భవనంలో కొనసాగిస్తున్నారు. మహిళా గ్రామ సంఘాల సమావేశం నిర్వహించినప్పుడు ఇబ్బంది అవుతోంది.

ప్రతిపాదనలు పంపిస్తాం

..అర్వింద్, సిరికొండ వైద్య ఆరోగ్య క్లస్టర్ వైద్యాధికారి

ఆర్యోగ ఉపకేంద్ర భవనాల నిర్మాణానికి స్థలం చూపించాలని చాలాసార్లు పంచాయతీ పాలక వర్గాన్ని, కార్యదర్శిని అడిగాం. కానీ, ఇప్పటి వరకు చూపించలేదు. స్థలం చూపిస్తే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం.

జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలని వినతి

నిజామాబాద్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల(జేపీఎస్)ను గ్రేడ్-4 కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని కోరుతూ శనివారం తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్(టీపీఎస్ఎఫ్) నాయకులు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు వినతి పత్రం ఇచ్చారు. దస్త్రం మూడు నెలలుగా స్థానిక సంస్థల అదనపు పాలనాధికారి వద్ద పెండింగ్‌లో ఉందని ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సుమన్ తెలిపారు. ఇందులో కార్యదర్శి శ్రవణ్ తదితరులున్నారు.



కలెక్టర్‌కు పత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

జిల్లా కోర్టులో స్వచ్ఛభారత్

నిజామాబాద్ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్‌లో భాగంగా జిల్లా కోర్టులో శనివారం జడ్జి కుంచాల సునీత ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో న్యాయసేవా సంస్థ కార్యదర్శి పద్మావతి, జడ్జిలు శ్రీకాంత్‌బాబు, గోపీకృష్ణ, మొదటి అదనపు కోర్టు మేజిస్ట్రేట్ కుష్బు ఉపాధ్యాయ, కోర్టు పరిపాలనాధికారి చంద్రమోహన్, డిఫెన్స్ చీఫ్ రాజ్‌కుమార్ సుబేదార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్ గౌడ్, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.



చెత్త ఎత్తుతున్న జిల్లా జడ్జి కుంచాల సునీత

ఎమ్మెల్సీ కవిత కనబడటం లేదని ఫిర్యాదు

నిజామాబాద్ నేరవిభాగం : ఆరు నెలలుగా ఎమ్మెల్సీ కవిత కనిపించడం లేదని కాంగ్రెస్ నాయకులు ఒకటో ఠాణాలో శనివారం ఫిర్యాదు చేశారు. ప్రజలు కట్టే పన్నులతో జీతం తీసుకుంటున్న ఎమ్మెల్సీ వారి సమస్యలు వినాలని పేర్కొన్నారు. ఆమె ఎక్కడ ఉన్నా ప్రజల మధ్యకు తీసుకురావాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ప్రవీణ్‌కుమార్, సాయికుమార్, శేఖర్ ఉన్నారు.

మధ్యవర్తిత్వ కేంద్రంలో కేసు పరిష్కారం

బోధన్ : బోధన్‌లోని సామాజిక మధ్యవర్తిత్వ కేంద్రంలో శనివారం ఒక కుటుంబ సమస్యకు పరిష్కారం చూపించారు. ఏకచక్రనగర్‌కు చెందిన హేమలత తన భర్త రాజు తనను, పిల్లలను పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ఇరువురిని పిలిపించిన కేంద్రం ప్రతినిధులు పద్మాసింగ్, సుజాత, రాజేందర్‌సింగ్ వారితో చర్చించారు. భార్య షరతులకు భర్త అంగీకరించడంతో మండల న్యాయసేవా అధికార సంస్థ ఛైర్మన్, జడ్జి రవికుమార్ చేతులమీదుగా అవార్డు ఇప్పించారు.

నిర్వహణ ఆదర్శం

బోధన్ గ్రామీణం : ముల్కనూర్ ప్రాథమిక సహకార సంఘాన్ని మినార్‌పల్లి సొసైటీ సభ్యులు శనివారం సందర్శించారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉన్న ముల్కనూర్ సొసైటీని అధ్యయనంలో భాగంగా వెళ్లి వివిధ అంశాలపై అక్కడి అధికారులు, సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. సంఘ నిర్వహణ ఆదర్శంగా ఉన్నట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సంఘ ఛైర్మన్ రవీందర్‌బాబు, వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రావు, కార్యదర్శి హన్మాండ్లు పాల్గొన్నారు.

దంత వైద్య శిబిరం

ఖలీల్‌వాడి : లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూరు ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. దంత వైద్యులు నందకుమార్, అలేఖ్య, రాజశేఖర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లయన్స్ జోన్ ఛైర్మన్ విజయానంద్, పూర్వ అధ్యక్షుడు గంగాదాస్, కార్యదర్శి రవీంద్రనాథ్, కోశాధికారి రాఘవేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు టీకాలు

నిజామాబాద్ వ్యవసాయం : జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం నిర్వహించారు. కోటగల్లీలోని వైద్యశాలలో 67, మండలాలతో కలిపి మొత్తం 456 పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేశారు. జిల్లా పశువైద్యాధికారి జగన్నాథచారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

స్థల పరిశీలన

పోతంగల్ : హెగ్డోలికి చెందిన ఓ వ్యక్తి పెట్రోల్ బంక్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో శనివారం స్థలాన్ని, పత్రాలను పరిశీలించారు. అనంతరం మంజీర వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని చూశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, ఆర్‌ఐ సాయిలు తదితరులు ఉన్నారు.

తెవివి భూములు కాపాడాలి

నిజామాబాద్ కలెక్టరేట్: తెవివికి చెందిన 50 ఎకరాల భూమిని కబ్జా నుంచి కాపాడాలని కోరుతూ శనివారం పీడీఎస్‌యూ నాయకులు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు వినతి పత్రం ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, రవీందర్, శివసాయి, వంశీ ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

బోధన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ట్రాఫిక్ నిబంధనలపై సీఐ వెంకటనారాయణ అవగాహన కల్పించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలను వివరించారు. ప్రమాదరహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. కరపత్రాలను పంపిణీ చేశారు.

రూ.20 వేల క్రీడాదుస్తుల వితరణ

సిరికొండ : రావుట్ల జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు రూ.20 వేల విలువైన క్రీడాదుస్తులను గ్రామానికి చెందిన రఘు అందజేశారు. దాతకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

రెవెన్యూ శాఖలో కలపాలి

నిజామాబాద్ అర్బన్: రెవెన్యూ శాఖలోనే తమను కలపాలని కోరుతూ పూర్వ వీఆర్‌ఏలు శనివారం నిజామాబాద్ దక్షిణ మండల తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఇతర శాఖలో పని చేసే పరిస్థితి లేదని పేర్కొన్నారు. దయాసాగర్, లింగం, అనిల్, సాయిలు ఉన్నారు.

యోగా సాధనతో ఆరోగ్యం

నిజామాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: యోగా సాధనతో ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.ప్రతిమారాజ్ అన్నారు. నగరంలోని శివాజీనగర్‌లో శనివారం జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యోగా రాంచందర్ అధ్యక్షతన ఐదో రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. జిల్లాలోని పలు పాఠశాలల సాధకులు యోగాసనాలు ప్రదర్శించారు. ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహించి బహుమతులు అందించనున్నారు. కార్యక్రమంలో ఎన్‌వైకే యువజన అధికారిణి శైలీబెల్లాల్, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నందనం కృపాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినుల ప్రదర్శన తిలకిస్తున్న డా.ప్రతిమారాజ్, ఎన్‌వైకే అధికారిణి శైలీబెల్లాల్

తైక్వాండో శిక్షణతో ఆత్మరక్షణ

ఇందూర్ సిటీ, న్యూస్‌టుడే: తైక్వాండో శిక్షణతో ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యంగా ఉంటామని నిజామాబాద్ తైక్వాండో సంఘం ఛైర్మన్ బస్వా లక్ష్మీనర్సయ్య తెలిపారు. నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శనివారం క్రీడాకారులను బెల్టు పరీక్షలకు సన్నద్ధం చేశారు. ఏడేళ్ల నుంచి 70 ఏళ్ల వరకు శిక్షణ తీసుకోవచ్చన్నారు. సంఘం ప్రధానకార్యదర్శి, శిక్షకుడు మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.



క్రీడాకారులతో బస్వా లక్ష్మీనర్సయ్య



చెట్టును ఢీకొన్న లారీ.. డ్రైవర్ మృతి

ఇందల్‌వాయి, న్యూస్‌టుడే : మండలంలోని లింగాపూర్ చౌరస్తా వద్ద శుక్రవారం రాత్రి ధర్పల్లి- ఇందల్‌వాయి రహదారి పక్కనున్న చెట్టును లారీ ఢీకొట్టిన ఘటనలో చోదకుడు మృతి చెందినట్లు ఎస్సై మనోజ్‌కుమార్ శనివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లా దేవాపూర్‌కి చెందిన బిస్మిల్లా ఖాన్ (34) సిమెంట్ లోడ్‌తో అన్సాన్‌పల్లి వచ్చి అక్కడ కొన్ని బస్తాలు ఖాళీ చేసి, మిగిలినవి తీసుకొని ఇందల్‌వాయి బయలుదేరాడు. లింగాపూర్‌చౌరస్తా వద్ద లారీ అదుపుతప్పి రహదారి పక్కనున్న చెట్టుకు ఢీకొట్టడంతో క్యాబిన్‌లో ఇరుక్కుని మృతి చెందారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వాగులో పడ్డ యువకులు.. కాపాడిన గ్రామస్థులు

నవీపేట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంతో సహా వాగులో పడిన యువకులను స్థానికులు రక్షించిన ఘటన జన్నేపల్లిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్థులు శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. నందిపేట మండలం కంఠంకు చెందిన యశ్వంత్(25), రమేశ్(24) కలిసి ద్విచక్ర వాహనంపై నవీపేట మండలం జన్నేపల్లికి పని నిమిత్తం బయల్దేరారు. గ్రామ శివారులోని వాగు వంతెనపై ఏర్పడిన గుంతను తప్పించే క్రమంలో ప్రమాదవశాత్తు వాహనంతో సహా వారిద్దరూ వాగులో పడిపోయారు. అటుగా వెళ్తున్న వారు గమనించి స్థానికులకు సమాచారం అందించారు. స్థానిక మత్స్యకారులు ఘటనాస్థలికి చేరుకుని తెప్పపై గాలించారు. కొద్ది దూరంలో వాగులోని బండరాయిపై ఉన్న ఇద్దరు యువకులను గుర్తించి వారిని కాపాడి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. వాగులో నీటిప్రవాహం లేకపోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్థులు పేర్కొన్నారు. యువకులు స్వల్పంగా గాయపడ్డారు. ఈ మేరకు కుటుంబీకులకు సమాచారం అందించగా వారు వచ్చి యువకులను తీసుకెళ్లారు. వంతెనపై ఉన్న ప్రమాదకర గుంత పూడ్చాలని అధికారులకు పలు మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు అందలేదని పోలీసులు చెప్పారు.

అయిదుగురి రిమాండ్

మోపాల్, న్యూస్‌టుడే: కంజరలో రెండు కుటుంబాల మధ్య గొడవలు హత్యకు దారి తీసిన కేసులో అయిదుగురిని అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సురేష్‌కుమార్ తెలిపారు. గాజ నరహరిపై దాడి చేసి హత్య చేసిన వారిలో సత్యనారాయణ, లలిత, పూజిత, వంశీ, సందీప్‌లను జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు.

నియంత్రికల ధ్వంసం

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: బోధన్ పట్టణ శివారు వ్యవసాయ క్షేత్రాల్లోని రెండు విద్యుత్తు నియంత్రికలను శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. నియంత్రికలోని రాగితీగలు ఎత్తుకెళ్లారు. శనివారం రైతులు గుర్తించి విద్యుత్తుశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ఎడపల్లి, న్యూస్‌టుడే: సాటాపూర్ గేటు వద్ద నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి త్రుటిలో ప్రమాదం తప్పింది. బోధన్ నుంచి నిజామాబాద్ వైపు లోడుతో వెళ్తున్న ఓ గూడ్స్ వాహనం అదుపు తప్పి విభాగినిని ఢీకొట్టింది. డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు. ఎప్పుడూ రద్దీగా ఉండే రహదారిపై వాహనాలు రాకపోవడంతో త్రుటిలో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు వాహనాన్ని పక్కకు తొలగించారు.

ఎస్‌ఈకి సన్మానం

నిజామాబాద్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రోడ్లు భవనాల శాఖ జిల్లా ఎస్‌ఈ హన్మంతరావు ఈ నెల 30న పదవీ విరమణ పొందనున్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో శనివారం దిశా కమిటీ సమావేశం చివర్లో ఎంపీ అర్వింద్ ఆయనను సన్మానించారు. అధికారులు ఎవరికీ భయపడొద్దని, నిబంధనల మేరకు పనులు చేయాలని ఎస్‌ఈ సూచించారు.



హన్మంతరావును సన్మానిస్తున్న ఎంపీ అర్వింద్

బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలి

నవీపేట : నవీపేట మండలం నందిగామలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని కోరుతూ జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు డి.సంజీవ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఎంపీ అర్వింద్‌కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ మేరకు ఎంపీని నిజామాబాద్‌లో కలిసి సమస్య విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో భూంరావు, ప్రభాకర్‌రావు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సర్వేకు సహకరించాలి

మోపాల్, న్యూస్‌టుడే: నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ పనుల గురించి మళ్లీ సర్వే చేయడానికి మంచిప్పలో నిపుణులు, ఇంజినీర్ల బృందం పర్యటించనుందని వారికి సహకరించాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు. శనివారం మంచిప్ప కూడలిలో సేవాలాల్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేసి అనంతరం రైతు వేదికలో విలేకరులతో మాట్లాడారు. ఏ మేరకు పనులు జరిగాయి.. పాత పద్ధతిలో పూర్తిచేయడానికి ఎంత ఖర్చవుతుందని అంచనాలు తయారు చేస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మంచిప్పలో ఇళ్లు ముంపునకు గురికావని ప్రజలు ఆందోళన చెందొద్దని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, నాలుగు వరసల రోడ్డు నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో గంగారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, యాదగిరి, సాయిరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

సిరికొండ, న్యూస్‌టుడే: మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రాజేందర్‌గౌడ్ తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబీకులను రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్ శనివారం పరామర్శించారు. డీసీసీ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, గంగారెడ్డి, గంగాధర్, అసిఫ్, శోభన్ తదితరులు ఉన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి సన్మానం

నవీపేట, న్యూస్‌టుడే: నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా నియమితులైన రాంచందర్ శనివారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయనను సన్మానించారు. వచ్చే నెల 7న నిజామాబాద్ మార్కెట్ కమిటీలో నిర్వహించనున్న తమ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాల్సిందిగా టీపీసీసీ అధ్యక్షుడిని ఆహ్వానించినట్లు రాంచందర్ చెప్పారు. నవీపేట మండలం బినోలకు చెందిన రాంచందర్ గతంలో మండలాధ్యక్షుడిగా పని చేశారు.



మహేశ్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న రాంచందర్

అనాథ శవానికి అంత్యక్రియలు

నిజామాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: మూడో ఠాణా పరిధిలో నాలుగు రోజుల కిందట ఒకరు మృతి చెందగా ఇందూర్ యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. నగరంలోని సార్వజనిక్ శ్మశానవాటికలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సాయిబాబు, కార్యదర్శి జయదేవ్ వ్యాస్, సాయితేజ, పురుషోత్తంరెడ్డి మూడో ఠాణా సిబ్బంది తాయూబ్ అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు.

ఎన్‌సీసీ శిబిరంలో వైద్యపరీక్షలు

నిజామాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: నాగారంలోని రాజారాం స్టేడియంలో ఎన్‌సీసీ 12వ బెటాలియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ శిబిరంలో శనివారం క్యాడెట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, మేఘన డెంటల్ కళాశాల ఆధ్వర్యంలో దంత పరీక్షలు, లయన్స్ క్లబ్ బోధన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారని క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణుప్రసాద్ నాయర్ తెలిపారు. శిక్షణ శిబిరంలో 600 మంది క్యాడెట్లు శిక్షణ పొందుతున్నారని పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి ఆంజనేయులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

సిరికొండ, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిరికొండకు చెందిన కార్యకర్త బాబురావు తండ్రి మృతి చెందడంతో వారిని పరామర్శించారు. కోటపాటి నర్సింహంనాయుడు, రాజేశ్వర్‌రెడ్డి, రామస్వామి, లింబాద్రిగౌడ్ తదితరులు ఉన్నారు.



సమావేశమైన నాయకులు

బతుకమ్మ సంబరాలు

బోధన్, న్యూస్‌టుడే : పట్టణ శివారులోని ఇందూరు బీఈడీ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు పూల బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు. అనంతరం సంప్రదాయబద్ధంగా సమీపంలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ పాటలు, నృత్యాలతో హోరెత్తించారు. ప్రిన్సిపల్ అప్పలనాయుడు, కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మలతో విద్యార్థులు, అధ్యాపకులు

'హైడ్రా సర్వేపై వదంతులు నమ్మొద్దు'

బోధన్, న్యూస్‌టుడే : బోధన్‌లో హైడ్రా సర్వేపై వదంతులను ప్రజలు నమ్మొద్దని పుర ఛైర్‌పర్సన్ పద్మ కోరారు. బల్దియాలో పాలకవర్గ సర్వసభ్య సమావేశం శనివారం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. కౌన్సిలర్ ఇమ్రాన్ సమావేశంలో పట్టణంలో హైడ్రా సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగిస్తారనే ప్రచారం జరుగుతోందని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. ఛైర్‌పర్సన్ స్పందిస్తూ.. ఇప్పటి వరకు రెవెన్యూ, పురపాలక, జలవనరులశాఖ నుంచి హైడ్రా, సర్వేకు సంబంధించిన ఎలాంటి సమాచారం రాలేదని వివరించారు. పట్టణంలోని చెరువుల విస్తీర్ణంపై ఎవరూ సర్వే నిర్వహించినట్లు తమకు సమాచారం లేదన్నారు. భవిష్యత్తులో అలాంటిదేమైనా ఉంటే కౌన్సిలర్ల దృష్టికి తీసుకొస్తామని చెప్పారు. వదంతులను నమ్మడం, వ్యాప్తి చేయడం సరికాదని పేర్కొన్నారు. బల్దియాకు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చొరవతో రూ.15కోట్ల ప్రతిపాదనలు పంపాలని పురపాలకశాఖ లేఖ రాసిందని, ఈ నిధుల సాధనకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పలు సమస్యలు కౌన్సిలర్లు ప్రస్తావించగా, అజెండా అంశాలను ఆమోదించారు.



మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ పద్మ

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

ఎడపల్లి, న్యూస్‌టుడే: ఎడపల్లిలో నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. కొంతమంది ప్రయాణికులు ఆటోలో బోధన్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తుండగా ఎడపల్లి వద్దకు రాగానే ఓ ద్విచక్ర వాహనదారుడు కారుకు ఒక్కసారిగా అడ్డు రావడంతో సడన్ బ్రేక్ వేశాడు. వెనుక వేగంగా వస్తున్న ఆటో కారును ఢీకొట్టి అదుపు తప్పి బోల్తా పడింది. ఆటోలో ఉన్న ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను నిజామాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు వివరాలు సేకరించారు.

ఆర్మూర్
• ఆర్మూర్ • బాల్కొండ

ఆర్మూర్ ఏసీపీగా వెంకటేశ్వర్ రెడ్డి



ఏసీపీకి స్వాగతం పలుకుతున్న ఎస్‌హెచ్‌వో

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్మూర్ నూతన ఏసీపీగా వెంకటేశ్వర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ సీఐడీ విభాగంలో ఏసీపీగా పనిచేసిన ఆయన బదిలీపై ఆర్మూర్‌కు వచ్చారు. ఇక్కడ పనిచేసిన బస్వారెడ్డి అదనపు డీసీపీగా పదోన్నతిపై వెళ్లారు. ఆర్మూర్ ఠాణా ఎస్‌హెచ్‌వో రవికుమార్ ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అందజేసి స్వాగతం పలికారు.

ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా శిక్షణ కలెక్టర్

మాక్లూర్, న్యూస్‌టుడే: రెండేళ్లకు పైగా విధులు నిర్వహించిన మాక్లూర్ ఎంపీడీవో క్రాంతి శనివారం దీర్ఘకాలిక సెలవు పెట్టారు. ఈ క్రమంలో ఇన్‌ఛార్జిగా శిక్షణ కలెక్టర్ సంకేత్‌కుమార్ నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు.

గురుకులంలో ఉపాధ్యాయుల పెన్‌డౌన్


నిరసన తెలుపుతున్న గురుకుల ఉపాధ్యాయులు

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: గురుకులాల్లోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురుకుల విద్యా జేఏసీ పిలుపు మేరకు శనివారం పట్టణంలోని చీమన్‌పల్లి గిరిజన సంక్షేమ బాలుర గురుకులంలో ఉపాధ్యాయులు పెన్‌డౌన్, చాక్ డౌన్ చేసి నిరసన తెలిపారు. పది రోజులుగా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శించారు. ట్రైట యూనియన్ నిజామాబాద్ జిల్లా బాధ్యులు శ్రీనివాస్ మాట్లాడారు. వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ్, అశోక్, రమేశ్, శ్రీకాంత్, ప్రవీణ్, రవి, రఘు, సుకన్య, జమున, పద్మ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

30న ఎక్సైజ్ కార్యాలయం ప్రారంభం

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్మూర్ పట్టణ శివారులోని మామిడిపల్లిలో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ కార్యాలయాన్ని ఈ నెల 30న ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభిస్తారని సీఐ స్టీవెన్ సన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని అన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

94939 26837
98666 11160

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: నాలుగో వార్డులో చెట్ల కొమ్మలు రోడ్లపైకి రావడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. చెట్ల కొమ్మలు తొలగించాలి. **- దినేశ్ కుమార్**

సమాధానం: సిబ్బందిని పంపి, సమస్యను పరిష్కరిస్తాం.
- రాజు, బల్దియా కమిషనర్, ఆర్మూర్

భీమ్‌గల్ గ్రామీణం, న్యూస్‌టుడే: ముచ్కూర్ గ్రామ పంచాయతీ దగ్గర మురుగు కాలువ శుభ్రం చేయడం లేదు. దుర్వాసన వస్తోంది. **-స్థానికులు**

సమాధానం : ఈ సమస్య మా దృష్టికి వచ్చింది. వెంటనే శుభ్రం చేయిస్తాం.
-సతీష్, పంచాయతీ కార్యదర్శి

వీధి దీపాల ఏర్పాటు



ఆర్మూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూర్ మండలం దేగాంలో వీధి దీపాలు వెలుగడం లేదని, రాత్రి సమయంలో బయటకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బందితో దీపాలు (లైట్లు) పెట్టించి సమస్యను పరిష్కరించారు.

స్పందనకు స్పందనం

వాహనం వచ్చింది

భీమ్‌గల్: భీమ్‌గల్ పట్టణంలోని బాపూజీ నగర్‌కు చెత్తను తరలించే వాహనం రావడం లేదని కాలనీవాసులు 'మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపల్ అధికారులు స్పందించారు. శనివారం చెత్త తరలించే వాహనాన్ని కాలనీకి పంపారు. చెత్తను సేకరించే విధంగా చర్యలు తీసుకున్నారు.

చెత్త తొలగింపు

భీమ్‌గల్: బాపూజీనగర్‌లోని ఖాళీ ప్లాట్లలో నీళ్లు నిలుస్తున్నాయి. పిచ్చి మొక్కలు పెరిగాయని స్థానికులు 'మేమున్నాం మీకుతోడుగా'కు చెప్పారు. మున్సిపల్ సిబ్బంది చెత్త, పిచ్చి మొక్కలను తొలగించారు.

భీమ్‌గల్ గ్రామీణం: బడాభీమ్‌గల్‌లోని కేసీఆర్ కాలనీలో చెత్త సేకరణకు ట్రాక్టర్ సరిగ్గా రావడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. పంచాయతీ కార్యదర్శి రజిత స్పందించి సిబ్బందితో చెత్త సేకరించే విధంగా చర్యలు తీసుకున్నారు.

రాజీ మార్గమే ఉత్తమం

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: పంతాలకు పోయి, క్షణికావేశంలో కేసుల పాలు కావొద్దని ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాజీమార్గాన్నే ఎంచుకోవాలని, తద్వారా కేసులు పరిష్కరమవుతాయన్నారు. డబ్బు, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఒక్కటైన దంపతులను ఆమె అభినందించారు. 4180 కేసులు పరిష్కారమైనట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, ఏపీపీ ఖాందేశ్ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సయ్య, ఉపాధ్యక్షుడు శంకర్, కార్యదర్శి అరుణ్, న్యాయవాదులు శ్రీధర్, జగన్, గణేశ్, శ్రీకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా

స్థలం కొన్నైనా ఇల్లు కట్టిస్తాం


లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

నందిపేట్ గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నిజం చేస్తుందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. ఇదివరకు స్థలం ఉన్నవారికే ఇంటి నిర్మాణానికి నిధులిస్తామని ప్రకటించామని, లేనివారికి కూడా స్థలం కొనైనా ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నామని ఆయన వెల్లడించారు. దీనిపై త్వరలో సర్కారు నిర్ణయం వెలువరిస్తుందని స్పష్టం చేశారు. నందిపేట్‌లో శనివారం ఉమ్మడి మండలంలోని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యేగా ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సహకరించి, మరింత బలం పెంచే బాధ్యత తీసుకోవాలని చెప్పారు. అందుబాటులో ఉండేవారిని ఎన్నుకోవాలని కోరారు. ఓడిపోయిన వారు కూడా ఎమ్మెల్యేగా చెలామణి అయ్యేలా ప్రవర్తిస్తున్నారని, వారిని నమ్మవద్దని వ్యాఖ్యానించారు.

అయిలాపూర్ వసతిగృహానికి రూ. 2.49 కోట్లు

అయిలాపూర్‌లోని ఎస్సీ బాలుర వసతిగృహానికి ప్రభుత్వం రూ. 2.49 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే ప్రకటించారు. అసెంబ్లీ వేదికగా ఈ హాస్టల్‌లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్ ఈ ఉత్తర్వులను శనివారం అందించారని చెప్పారు. కార్యక్రమంలో నందిపేట్, డొంకేశ్వర్ పార్టీ మండలాధ్యక్షులు సాయారెడ్డి, సురేందర్, సీనియర్ నాయకులు మారంపల్లి గంగాధర్, గాండ్ల నర్సాగౌడ్, లక్కంపల్లి చిన్నయ్య, అబ్బిగంగారాం, నవీన్, రాజు, రవి, నాగ సురేశ్, తారక్, శివ పాల్గొన్నారు.

చెట్ల పొదలు.. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించవు

బషీరాబాద్ నుంచి కోనసముందర్ వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డు చెట్ల పొదళ్లతో ప్రమాదకరంగా మారింది. కాడి చెరువు వద్ద చెట్లు రోడ్డుపైకి వచ్చాయి. భద్రతా సిబ్బంది తొలగించలేదు. చీకట్లో వాహనాలు ఎదురెదురుగా వస్తే ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా మారిన పొదళ్లను తొలగించాలని చోదకులు కోరుతున్నారు. **–న్యూస్‌టుడే, బషీరాబాద్(కమ్మర్‌పల్లి)**



ఆలూర్ ఎంఈవోగా నరేందర్

ఆర్మూర్ గ్రామీణం: ఆలూర్ ఎంఈవోగా నరేందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆలూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ ఇన్‌ఛార్జి ఎంఈవోగా నియమితులయ్యారు.

బాధిత కుటుంబానికి చేయూత

నందిపేట్ గ్రామీణం: శాపూర్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పంటుకొని పూర్తిగా నిర్వాసితురాలైన బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ శనివారం చేయూతనందించింది. ఈనెల 20న సామగ్రి, నగదు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో బయటకు వచ్చిన సాయమ్మ, నర్సుబాయిలకు తమ వంతుగా రూ. 5 వేల నగదుతో పాటు బియ్యం, నిత్యావసరాలను అందించారు. జిల్లా అధ్యక్షుడు దేగం యాదాగౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు దంతాల ఆనంద్, లక్ష్మీనారాయణగౌడ్, సాయిబాబా, మల్లేశ్ పాల్గొన్నారు.

మొరాయించిన సిగ్నళ్లు


ప్రమాదకరంగా వెళ్తున్న వాహనదారులు

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్మూర్ పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థ మళ్లీ మొరాయించింది. మామిడిపల్లి చౌరస్తాలో పనిచేయడం లేదు. రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేయగా, నిర్వహణకు ఇప్పటివరకు రూ. లక్షలు ఖర్చు చేశారన్న విమర్శలు ఉన్నాయి. సిగ్నళ్లు పనిచేయకపోవడంతో వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. ఆ సమయంలో అక్కడ పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది సైతం రద్దీ కట్టడికి ఉండటం లేదు. ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో వాహనదారులు ఇష్టారీతిన వెళ్తున్నారు. ఆ సమయంలో కొందరు యువకులు ద్విచక్ర వాహనంపై ఉండి మరో ద్విచక్ర వాహనాన్ని కాలుతో నెట్టడం చేస్తున్నారు. రద్దీగా ఉండే ఈ రోడ్డులో ఇలాంటి చర్యలతో ప్రమాదాల బారిన పడే అవకాశం లేకపోలేదు. అధికారులు స్పందించి సిగ్నల్స్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని, ట్రాఫిక్ కట్టడికి సిబ్బందిని నియమించాలని కోరుతున్నారు.

మానాల ట్రస్ట్‌తో క్రీడలకు ప్రోత్సాహం

కమ్మర్‌పల్లి, న్యూస్‌టుడే: వచ్చే ఐదేళ్లు మానాల ట్రస్ట్‌తో క్రీడల నిర్వహణకు ఆర్థిక సహకారం అందిస్తామని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. కమ్మర్‌పల్లిలో మండలస్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. మానాల ట్రస్ట్‌తో క్రీడల నిర్వహణకు రూ. 25 వేలు, విజేతకు రూ. 10 వేలు, రన్నరప్‌నకు రూ. 5వేలు అందిస్తామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజనేయులు, ఎంపీడీవో రాజ శ్రీనివాసు, ఎంఈవో ఆంధ్రయ్య, కన్వీనర్ సాయన్న, పాలెపు నర్సయ్య, సుంకెట రవి, ఈర్నాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మోహన్‌రెడ్డి

'భాజపాతోనే పట్టణాభివృద్ధి'


మామిడిపల్లిలో సభ్యత్వ నమోదు చేయిస్తున్న భాజపా నాయకులు

ఆర్మూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: మామిడిపల్లిలో శనివారం భాజపా పట్టణ శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జాతీయ నాయకులు లోక భూపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. . రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించాలన్నారు. తమ పార్టీతోనే పట్టణం అభివృద్ధి చెందుతుందన్నారు. ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు రాజ్‌కుమార్, కిరణ్‌కుమార్, ఉదయ్‌గౌడ్, దక్షిణమూర్తి, సందీప్‌గుప్తా, చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా హరీశ్


ఎన్నికైన నూతన కార్యవర్గం

నందిపేట్ గ్రామీణం, న్యూస్‌టుడే: వెల్మల్ గ్రామ మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోజూరి హరీశ్, ఉపాధ్యక్షుడిగా గొజ్జి కిషన్, కోశాధికారిగా ఇస్సాపల్లి నరేంద్ర, ప్రధాన కార్యదర్శిగా ఉద్దిరి శేఖర్, సభ్యులుగా పడిగెల దేవన్న, శేఖర్, మల్లయ్య, కౌలాస్‌చిన్నయ్యలను నియమించారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

నందిపేట్ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో వ్యసనాలకు దూరంగా ఉండాలని నందిపేట్ పోలీసులు సూచించారు. నందిపేట్‌లోని సాంకేతిక కళాశాలలో శనివారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, యాంటీ ర్యాగింగ్, డయల్-100, మహిళా భద్రత, క్రమశిక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ ఎస్. రాజ్‌కుమార్, పోలీసు సిబ్బంది వసంత్‌రావు, లింగం, విఠల్, రాజేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సోయా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

కమ్మర్‌పల్లి, న్యూస్‌టుడే: సొసైటీ ద్వారా సోయాబీన్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కమ్మర్‌పల్లి సొసైటీ ఛైర్మన్ రేగుంట దేవేందర్ అన్నారు. కమ్మర్‌పల్లిలో జరిగిన సొసైటీ జనపద సభలో శనివారం ఆయన మాట్లాడారు. వరికి రూ 500 బోనస్ ఇవ్వాలని, రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు. సొసైటీ లావాదేవీలను చదివి వినిపించారు. వైస్ ఛైర్మన్ అరుణ్ రెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న సొసైటీ ఛైర్మన్ రేగుంట దేవేందర్

ఎల్ఈడీ బల్బుల తయారీ కార్యశాల

ఏర్గట్ల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎల్ఈడీ బల్బుల తయారీ కార్యశాలను భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాన్ని నిత్యజీవితంలో ఉపయోగించడమే నిజమైన జ్ఞానమని అన్నారు. ఎల్ఈడీ ట్యూబ్‌లను వాడడం వల్ల విద్యుత్తు ఆదా అవుతుందని, తన సొంత ఖర్చులతో మెటీరియల్ తెప్పించి 50 ట్యూబ్‌లను విద్యార్థులతో తయారు చేయించినట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు కొమరగిరి కృష్ణాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడారు. ప్రిన్సిపల్ నవిత, యాజమాన్యం అల్జాపూర్ లక్ష్మీనారాయణ, రాజ సులోచన, కోశాధికారి గంగాధర్, అక్షయ్, శ్రేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహేశ్‌గౌడ్‌ను కలిసిన నాయకులు



మాక్లూర్, న్యూస్‌టుడే: టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మాక్లూర్ మండలానికి చెందిన పలువురు నాయకులు శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో కలిశారు. శాలువాలు కప్పి సన్మానించారు. మండలంలో నెలకొన్న సమస్యలు వివరించారు. వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవిప్రకాశ్, సీనియర్ నేతలు జైల్‌సింగ్, పురుషోత్తం, స్వామి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ గ్రామీణం: మహేష్‌కుమార్‌గౌడ్‌ను శనివారం కొటార్మూర్ గౌడ సంఘం ప్రతినిధులు మార్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గంగాధర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, వెంకట్‌గౌడ్, గంగాధర్, విద్యాసాగర్‌గౌడ్, క్రాంతిగౌడ్ తదితరులు ఉన్నారు.

నీటి శుద్ధీకరణ యంత్రం వితరణ

ఆర్మూర్ గ్రామీణం: చేపూర్‌కు చెందిన గడ్డమీది లింగంగౌడ్ తన తండ్రి ఈశ్వర్‌గౌడ్ జ్ఞాపకార్థంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ. 65 వేల విలువైన నీటి శుద్ధీకరణ యంత్రాన్ని శనివారం అందజేశారు. ఎస్‌హెచ్‌వో రవికుమార్, ఎంఈవో రాజగంగారాం, రిషిత ఆసుపత్రి అధినేత డాక్టర్ వెంకట్‌గౌడ్, రవిగౌడ్ యంత్రాన్ని ప్రారంభించారు. మాజీ సర్పంచి సాయన్న, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ ఉప సర్పంచి రాజు, పాల్గొన్నారు.



డెస్క్ బెంచీలు..

భీమ్‌గల్ గ్రామీణం: బెజ్జోరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానందరెడ్డి శనివారం రూ. లక్ష విలువ చేసే 20 డెస్క్ బెంచీలను వితరణగా అందించారు. ప్రధానోపాధ్యాయులు హఫీజుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి

భీమ్‌గల్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చెరకుపల్లి జయపాల్‌రెడ్డి అన్నారు. కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . మంచి ఉత్తీర్ణత సాధించి కళాశాలకు పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులు అలరించాయి. నిజామాబాద్, ఆర్మూర్, మోర్తాడ్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు బుద్ధిరాజ్, గంగాధర్, విజయానందరెడ్డి, తులసిదాస్, జిల్లా ఈసీ కృష్ణదాస్ పాల్గొన్నారు.



ఉపన్యసిస్తున్న ప్రిన్సిపల్ జయపాల్‌రెడ్డి

మున్సిపల్ సిబ్బందికి సామగ్రి అందజేత

భీమ్‌గల్, న్యూస్‌టుడే: భీమ్‌గల్ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు రేడియం జాకెట్లు, రెయిన్ కోట్లు, బూట్లు ఇతర సామగ్రిని ఛైర్ పర్సన్ ప్రేమలత శనివారం అందజేశారు. పని ప్రదేశాల్లో కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సామగ్రిని అందజేశామన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి మండల వైద్యాధికారి అజయ్‌పవార్ వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, వైస్ ఛైర్మన్ గున్నాల భగత్, కౌన్సిలర్లు లింగయ్య, సీహెచ్. గంగాధర్, నాయకులు ముత్తెన్న, అబ్దుల్‌రజాక్, ప్రసాద్, కోఆప్షన్ సభ్యుడు అజ్మతుల్లా, ఆర్ఐ నరేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఓంకార్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



కుక్కల కళ్లల్లోకి సూటిగా చూడొద్దు

మాక్లూర్, న్యూస్‌టుడే: శునకాల కళ్లల్లోకి సూటిగా చూస్తే అవి కరిచే ప్రమాదముంటుందని మండల పశువైద్యాధికారి ఉమామసహెర్ హెచ్చరించారు. మాక్లూర్‌లో శనివారం 24 పెంపుడు కుక్కలకు రేబిస్ నివారణ టీకాలు వేశారు.

బాల్కొండ: బాల్కొండ పశువైద్య శాలలో శునకాలకు రేబిస్ నివారణ టీకాలు వేశారు. పశువైద్యాధికారి గౌతమ్ రాజ్, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో గంగామోహన్‌లు పాల్గొన్నారు.

ఆర్మూర్ గ్రామీణం: ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవం సందర్భంగా పెర్కిట్ ప్రాథమిక పశువైద్యశాలలో 42 పెంపుడు శునకాలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలు ఇచ్చారు. పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శైలజ, జూనియర్ వెటర్నరీ అధికారి రాజేశ్వర్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ శ్రీనివాస్‌గౌడ్, పశువైద్య సహాయకురాలు దివ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లిలో టీకాలను వైద్యాధికారి రాజశేఖర్‌రావు వేశారు. కచ్చితంగా రేబిస్ టీకాలు వేయించాలని సూచించారు.


మాక్లూర్‌లో శునకానికి టీకా వేస్తున్న పశు వైద్యాధికారి ఉమామసహెర్

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

భీమ్‌గల్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న 30మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానం చేశారు. ఎంఈవో స్వామి వీరికి శాలువా పూల మాలలతో సత్కరించి, అవార్డులను అందించారు. ఎంఎన్‌వో రమేష్, పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు ఎడ్ల శేఖర్, ప్రధాన కార్యదర్శి దయాకర్ పాల్గొన్నారు.

తుది ఓటర్ల జాబితా ఆవిష్కరణ

బాల్కొండ, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తుది ఓటర్ల జాబితాను శనివారం బాల్కొండతో పాటు గ్రామాల్లో ఆవిష్కరించారు. ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో గంగామోహన్ రమణ నిశాంత్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో నెమలి మృతి

నందిపేట్ గ్రామీణం, న్యూస్‌టుడే: డొంకేశ్వర్‌లోని వ్యవసాయ పంట క్షేత్రంలో శనివారం ఉదయం ఓ నెమలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు గుర్తించారు. స్థానిక రైతు ఇచ్చిన సమాచారంతో అటవీ డిప్యూటీ రేంజ్ అధికారి సుధాకర్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. పశువైద్యులను పిలిపించి వైద్య పరీక్షలు చేయించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పశువైద్యుడు డా. రతన్ అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు.

అవీ...ఇవీ.. అన్నీ

కోర్టులో స్వచ్ఛ భారత్

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్మూర్ కోర్టు ఆవరణలో శనివారం స్వచ్ఛ భారత్ నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా, జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి పాల్గొని పిచ్చి మొక్కలు తొలగించి, పరిసరాలు పరిశుభ్రం చేశారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు పోలీసులు పాల్గొన్నారు.



కార్యదర్శిని విచారించాలని తీర్మానం

కోనసముందర్(కమ్మర్‌పల్లి): కోనసముందర్ సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్‌పై వచ్చిన ఆరోపణలపై విచారించాలని తీర్మానించినట్లు సొసైటీ ఛైర్మన్ బాపురెడ్డి తెలిపారు. కోనసముందర్‌లో నిర్వహించిన సొసైటీ జనపదసభలో ఆయన మాట్లాడారు. వైస్ ఛైర్మన్ రాజన్న, డైరెక్టర్లు నారాయణ, గణేష్, రాజేశ్వర్‌రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్మూర్ బల్దియా ఆధ్వర్యంలో శనివారం వివిధ పాఠశాలలో స్వచ్ఛ భారత్ మిషన్‌పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజినీరు పూర్ణమౌలి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపిక...

బాల్కొండ: దూద్‌గాం శివారులోని తెలంగాణ బాలురు గురుకుల పాఠశాల పోచంపాడ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సురేందర్ తెలిపారు. నిజామాబాద్‌లో నిర్వహించిన యువజనోత్సవాల్లో ఎం. రితీష్, బి. సన్నీ, జి. హర్షవర్ధన్‌లు జానపద గేయ పోటీలో ప్రథమ బహుమతి సాధించారు.

వాగులో పడిన యువకులు

☛ కాపాడిన గ్రామస్థులు

నవీపేట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంతో సహా వాగులో పడిన యువకులను స్థానికులు రక్షించిన ఘటన జన్నేపల్లిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్థులు శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. నందిపేట మండలం కంఠంకు చెందిన యశ్వంత్(25), రమేశ్(24) కలిసి ద్విచక్ర వాహనంపై నవీపేట మండలం జన్నేపల్లికి పని నిమిత్తం బయల్దేరారు. గ్రామ శివారులోని వాగు వంతెనపై ఏర్పడిన గుంతను తప్పించే క్రమంలో ప్రమాదవశాత్తు వాహనంతో సహా వారిద్దరూ వాగులో పడిపోయారు. అటుగా వెళ్తున్న వారు గమనించి స్థానికులకు సమాచారం అందించారు. స్థానిక మత్స్యకారులు ఘటనాస్థలికి చేరుకుని తెప్పపై గాలించారు. కొద్ది దూరంలో వాగులోని బండరాయిపై ఉన్న ఇద్దరు యువకులను గుర్తించి వారిని కాపాడి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.